ఉమ్మడి జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు

జిల్లా	ప్రాంతం	ఉష్ణోగ్రత (డిగ్రీల్లో)
వికారాబాద్	మోమిన్‌పేట్	14.9
రంగారెడ్డి	శేరిలింగంపల్లి	16.3
మేడ్చల్	కొండాపూర్	17.1



రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లలో

పొరపాట్లు జరగొద్దు

● కలెక్టర్ నారాయణరెడ్డి ● నేడు మీర్కాన్‌పేటకు సీఎం రాక



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

కందుకూరు, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 8, 9వ తేదీల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు ఆదేశించారు. శనివారం మండలంలోని మీర్కాన్‌పేట రెవెన్యూలో సమ్మిట్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమానికి వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. సమ్మిట్‌ను విజయవంతానికి అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. సమ్మిట్ జరిగే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతాన్ని, హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. అయితే అంతర్జాతీయ సదస్సు పనులను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేడు (ఆదివారం) మధ్యాహ్నం మీర్‌ఖాన్‌పేటకు రానున్నారు. సీఎం రాక నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీ.రాజు, విద్యుత్ ఎస్ఈ శ్రీరామ్మోహన్, చీఫ్ ఇంజినీర్ పాండ్యానాయక్, డీఈ గోపాలకృష్ణ, ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ కె.గోపాల్ పాల్గొన్నారు.

మహేశ్వరం డీసీపీగా బాధ్యతల స్వీకరణ

మహేశ్వరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : రాచకొండ పోలీస్ కమిషనరేట్ మహేశ్వరం జోన్ డీసీపీగా కె.నారాయణరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ ఎస్పీగా ఉన్న ఆయన బదిలీపై మహేశ్వరం రాగా, ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన డి.సునీతారెడ్డి వనపర్తి జిల్లా ఎస్పీగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న నారాయణ రెడ్డి

వీడని ఉత్కంఠ!

ఖరారు కాని రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు

ఎట్టకేలకు కాంగ్రెస్ అధిష్ఠానం అన్ని జిల్లాల డీసీసీ అధ్యక్షులను ఖరారు చేసింది. కాగా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి నియామకాన్ని మాత్రం పెండింగ్‌లో పెట్టింది. ఇక్కడ పోటీ తీవ్రంగా ఉండడంతో ఎవరికి పగ్గాలు ఇవ్వాలనే దానిపై అధిష్ఠానం ఎటూ తేల్చకోలేకపోయింది. రాష్ట్రంలో రెండు జిల్లాల అధ్యక్ష పదవులు పెండింగ్ పెట్టగా అందులో రంగారెడ్డి జిల్లా ఒకటి. అయితే, మేడ్చల్ జిల్లా అధ్యక్ష బాధ్యతలను వజ్రేశ్ యాదవ్ (జంగయ్య యాదవ్)కు అప్పగించగా వికారాబాద్ జిల్లా బాధ్యతలను సీనియర్ నేత ధారాసింగ్‌కు అప్పగించింది.

- మరికొంత కాలం తప్పని ఎదురుచూపులు
- వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ధారాసింగ్
- మేడ్చల్-మల్కాజిగిరికి వజ్రేశ్ యాదవ్
- సామాజిక కూర్పు పాటించిన కాంగ్రెస్ అధిష్ఠానం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)/మేడ్చల్/ తాండూరు : కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ జిల్లాల అధ్యక్షుల ఎంపికలో సామాజిక సమీకరణాలకు పెద్ద పీట వేసింది. మేడ్చల్ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ బీసీ సామాజికవర్గానికి చెందినవారు.. కాగా వికారాబాద్ అధ్యక్షుడు ధారాసింగ్ ఎస్టీ సామాజికవర్గానికి చెందినవారు. సామాజిక కూర్పుతో పాటు సీనియార్టీని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అయితే మహిళలకు కూడా సగం పదవులు ఇస్తామని చెప్పినప్పటికీ ఆ మేరకు డీసీసీ అధ్యక్షుల ఎంపిక జరగలేదు. ఇదిలా ఉంటే రంగారెడ్డి జిల్లా విషయంలో పార్టీ అధినాయకత్వం ఎటూ తేల్చుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ పోటీ తీవ్రంగా ఉండడంతో పాటు కొందరు పెద్దలు ఎంపిక చేసిన పేర్ల విషయంలో ఫిర్యాదులు ఎక్కువగా వచ్చినట్లు సమాచారం. దీంతో పార్టీ అధినాయకత్వం మరోసారి జాబితాను పరిశీలించి పేరు ఖరారు చేస్తామని పార్టీ నేతలకు చెప్పినట్లు

మిగతా 8వ పేజీలో...



ధారాసింగ్, వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు

వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు

సమాచారం

ఉచిత శిక్షణ

మొయినాబాద్ రూరల్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు ఎంపీహెచ్‌డబ్ల్యూ(మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్) కోర్సులో రెండేళ్ల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు దుర్గాభాయి మహిళ శిశు వికాస కేంద్రం(మహిళా ప్రాంగణం) జిల్లా మేనేజర్ శైలకుమారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలోని చిలుకూరులో ఉన్న మహిళా ప్రాంగణంలో ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై 18 ఏళ్లు నిండిన మహిళలు రూ.200 డీడీ చెల్లించి మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. టెన్త్, ఇంటర్ మెమో, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫొటోలు దరఖాస్తుకు జతచేయాలని చెప్పారు. ఆసక్తి ఉన్న మహిళలు ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7660022523,24 నంబర్లలో సంప్రదించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం


ఇబ్రహీంపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రాప్ ప్రొడక్షన్ సబ్జెక్టులో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.రాధిక కోరారు. ఎమ్మెస్సీ అగ్రికల్చర్‌లో ఇతరులకు 55 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. నెట్ సెట్, పీహెచ్‌డీ కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందని ఆమె చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 25వ తేదీలోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె చెప్పారు.

ఏమవుతుందో?

●సర్పంచ్ రిజర్వేషన్లపై ఉత్కంఠ ● నేడు కొలిక్కి వచ్చే అవకాశం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : పంచాయతీ ఎన్నికలకు అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే రిజర్వేషన్లపై కసరత్తు ఇంకా కొలిక్కిరాకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. మా ఊరిలో సర్పంచ్, వార్డుల పరిస్థితి ఏమిటని స్థానిక నేతలు అధికారులను ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా ఆశావహులు రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయా..? రావా..? అనే టెన్షన్‌తో గడుపుతున్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో అనేక చోట్ల సర్పంచ్ ఆశావహులు భారీగా డబ్బు ఖర్చుపెట్టారు. చివరకు రిజర్వేషన్లు తమకు అనుకూలంగా రాకపోతే తమపరిస్థితి ఏమిటని ఆందోళన చెందుతున్నారు. ఇదిలాఉంటే సర్పంచ్, వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో ఈ ప్రక్రియ శనివారం అధికారులు పూర్తిచేశారు. అయితే రంగారెడ్డిజిల్లాలో మాత్రం ఇంకా దీనికి సంబంధించిన కసరత్తు

మిగతా 8వ పేజీలో...



రైతుల భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయండి

● ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు



కలెక్టరేట్ వద్ద ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు

యాచారం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నిషేధిత జాబితాలో ఉన్న రైతుల భూములను ఆన్‌లైన్‌లో వారి పేర్ల మీద నమోదు చేయాలని, కోర్టు ఉత్తర్వులను అమలు చేసి రైతులను ఆదుకోవాలని శనివారం ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి కోరారు. ఇదే విషయమై గతంలో పలుమార్లు కోర్టు ఉత్తర్వులు అందించామని వారు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిషేధిత జాబితాలో ఉన్న పట్టా భూములను రైతుల పేర్లు ఆన్‌లైన్ చేయకుండా వారిని ఇబ్బంది పెట్టడం అన్యాయమని వారు పేర్కొన్నారు. పట్టా భూములపై ప్రభుత్వ పెత్తనమేంటని వారు ప్రశ్నించారు. అధికారులు రైతుల గోడు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు శాంతియుత పోరాటం కొనసాగిస్తామన్నారు. తమ విలువైన భూములు నిషేధిత జాబితాలో ఉన్న కారణంగా తమ పిల్లల వివాహాలు, ఇతర కార్యక్రమాలు చేసుకోలేక ఇబ్బందుల పాలవుతున్నామన్నారు. కాగా మీ విషయాలను ఆర్డీవో, తహసీల్దారుతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ కవులు సరస్వతి తదితరులు ఉన్నారు.

1. 2. 3.. డ్యాన్స్

మాస్టర్‌గా రాణిస్తున్న యువకుడు



నృత్యం చేస్తున్న వెంకటేశ్

7
- బండలు పాలిషింగ్ చేస్తూ డ్యాన్స్‌లో రాణింపు
- పలువురి ప్రశంసలు అందుకుంటున్న వెంకటేశ్
- సినిమాల్లో సైడ్ డ్యాన్సర్‌గా గుర్తింపు
- కొరియోగ్రాఫర్‌గా ఎదగడమే లక్ష్యంగా ముందుకు
- పలు సత్కారాలు అందుకున్న తాండూరు యువకుడు

తోటి స్నేహితులు చేస్తున్న డ్యాన్స్ చూసి తాను కూడా డ్యాన్స్ చేయాలనుకున్నాడు. రాత్రివేళ నాపరాతి పాలిషింగ్ యూనిట్‌లో కార్మికుడిగా పని చేస్తూ పగటి వేళ తనకిష్టమైన డ్యాన్స్‌పై దృష్టి సారించాడు. తాండూరుకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బోయ వెంకటేశ్ అనే యువకుడు డ్యాన్స్ మాస్టర్‌గా రాణిస్తూ ప్రశంసలు అందుకుంటున్నాడు. తపనతో స్వతహాగా డ్యాన్స్ నేర్చుకొని ఎందరో యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

- తాండూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి)



నాపరాతి పాలిషింగ్ చేస్తున్న వెంకటేశ్

సర్వం సిద్ధం

నేడు ఇందిరమ్మ చీరల పంపిణీ

● కలెక్టరేట్‌లో మహిళా సమాఖ్య సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు అందజేత

●జిల్లాలో 7.5లక్షల చీరల పంపిణీకి సన్నాహాలు

●తొలివిడత గ్రామీణ ప్రాంతాలకు 2.5లక్షల చీరలు



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : జిల్లాలో నేటి నుంచి (ఆదివారం) మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నారు. చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డి.శ్రీధర్‌బాబు కలెక్టరేట్‌లో ఆదివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ నారాయణరెడ్డితో పాటు మహిళా సమాఖ్య సభ్యులందరూ హాజరుకానున్నారు. స్వర్గీయ ఇందిరా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 19న ప్రారంభించిన సంగతి తెలిసిందే. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నేడు మంత్రి శ్రీధర్‌బాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. తొలుత మహిళా సమాఖ్య సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేయాలని భావించినప్పటికీ తరువాత 18 ఏళ్లకు పైబడిన మహిళలందరికీ చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో దాదాపు 7.5లక్షల మంది మహిళలకు చీరలను అందజేయనున్నారు. తొలివిడత గ్రామీణ ప్రాంతాల్లో వీటిని పంపిణీ చేస్తారు. తరువాత పట్టణ ప్రాంతాల్లో జనవరి తరువాత పంపిణీ చేయనున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే పల్లెల్లో చీరల పంపిణీ బాధ్యతలను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు అప్పగించారు. గ్రామీణ ప్రాంతాల్లో 2.5లక్షల ఇందిరమ్మ చీరలను సిద్ధం చేశారు. 18ఏళ్లకు పైబడిన మహిళలకు ఆధార్ కార్డు ఆధారంగా అందచేస్తున్నారు. పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేకాధికారులను నియమించారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఈ కార్యక్రమం జరిగేలా చూడాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కోళ్ల పందెం గుట్టురట్టు

- బాకారంలో కోళ్ల పందెం స్థావరంపై రాజేంద్రనగర్ ఎస్‌ఓటీ పోలీసుల దాడి
- రూ.60.950 నగదు, 4కార్లు, 13సెల్‌ఫోన్లు స్వాధీనం

7



వందేమాతర గేయం.. భరతమాత గౌరవానికి ప్రతీక

కొత్తూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): వందేమాతర గీతం భరతమాత గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవ లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అమడపురం రణధీర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతర గీతలాపన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటయోధుల్లో వందేమాతరం నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. భగత్ సింగ్, సుభాష్‌చంద్రబోస్, వీరసావర్కర్ తదితర మహనీయులు వందేమాతరం నినాదంతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కదిలించారని పేర్కొన్నారు. బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అమడపురం నర్సింహ్మాగౌడ్, బీజేపీ సీనియర్ నాయకుడు ఎర్రవెల్లి నాగరాజుచారి, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవ లక్ష్మీనర్సయ్య

బాల్య వివాహాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత

ఆమనగల్లు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి):బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో ప్రజలు భాగస్వాం కావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమనగల్లులోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బాల్య వివాహ ముక్త్ భారత్ ప్రచార రథాన్ని సీడీపీవో శాంతిరేఖ, మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలనకు ఐసీడీఎస్, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాచైతన్య కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు ముందుండాలన్నారు. మానవ అక్రమ రవాణా నిరోధం, పౌష్టికాహార విలువలు, డ్రగ్స్‌తో అనర్థాల గూర్చి అంగన్‌వాడీలు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీటీ వినోద్, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనిత, సిబ్బంది దేవేందర్‌చారి, శ్రీలత, మోహినుద్దీన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, కాంగ్రెస్ ఆదివాసి రాష్ట్ర నాయకుడు కృష్ణానాయక్, బాబ తదితరులు పాల్గొన్నారు.



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే సంకల్పం

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు, కడ్తాల, కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాయకులు, అధికారులతో కలిసి ఇంది ర మహిళా శక్తి చీరలను, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆడబిడ్డలకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, డీసీసీ అధికార ప్రతినిధి జి.శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ గీతనర్సింహ, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, పర్వతరెడ్డి, ఆనంద్‌కుమార్, భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్, మోతీలాల్, వెంకటయ్య, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

బోర్డు తిప్పేసిన అజయ్ జ్యువెలర్స్



కులకచర్లలోని మూసి ఉన్న జ్యువెలర్స్

కులకచర్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాజస్థానీ మార్వాడీలు కష్టమర్ల బంగారం తాకట్టు పెట్టుకొని వడ్డీలకు అప్పులిస్తూ, నమ్మకంగా ఉం టున్నట్టు నటించి అధిక వడ్డీల ఆశచూపి కొందరి వద్ద అప్పు తీసుకొని బోర్డు తిప్పేయడం, రాత్రికి రాత్రి కుటుంబాలతో సహా ఉడాయించడం పరిపాటిగా మారింది. తాజాగా కులకచర్లలోని అజయ్ జ్యువెలర్స్ షాపు యజమాని బోర్డు తిప్పేశాడు. ఈ ప్రాంతంలో ఇలాంటి సంఘటన ఇటీవల నాలుగోది. ఐదేళ్ల క్రితం జ్యువెలర్స్ నిర్వహించిన రాజస్థాన్ రఘువీర్ లక్షలాది రూపాయలు విలువైన బంగారాన్ని తాకట్టు పెట్టుకొని రాత్రికి రాత్రే పారిపోయాడు. మూడేళ్ల క్రితం చౌడాపూర్‌లో మోహన్ జ్యువెలర్స్ షాపు యజమాని తాకట్టు బంగారం, రూ.లక్షల్లో అప్పు చేసి బిచానా ఎత్తేశాడు. రెండేళ్ల క్రితం కులకచర్లలో మధు హార్డ్‌వేర్ షాపు యజమాని స్థానికుల వద్ద అప్పు తీసుకొని రూ.కోట్లు కొల్లగొట్టి ఉడాయించాడు. అప్పట్లోనే వీరి మోసాలపై కేసులు నమోదైనా బాధితులకు నేటికీ న్యాయం జరగలేదు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

ఉద్యమకారులను గుర్తించండి



కోదండ రాంను సన్మానిస్తున్న వెంకట్ రాంరెడ్డి

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయించాలని ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.వెంకట్‌రాంరెడ్డి కోరారు. శనివారం ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్ కోదండరాంకు హైదరాబాద్‌లో వినతి పత్రాన్ని ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమకారుల త్యాగం, శ్రమ మరిచిపోలేనిదని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అండగా నిలిచి ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయించాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల సంక్షేమ సంఘం సభ్యులు టీజీ శ్రీనివాస్, కళ్లెం నర్సింహారెడ్డి, ఆంజనేయులు, ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

మర్పల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎన్నికలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయుడు రామేశ్వర్ అన్నారు. శనివారం మర్పల్లి జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎన్నికలపై మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల బరిలో అభ్యర్థులు, నామినేషన్‌లు, ప్రచారం, ఎన్నికల అధికారుల గురించి విద్యార్థులకు వివరించారు. 170 మంది విద్యార్థులు పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అలీమొద్దీన్, నవీన్, జంగయ్య, అయేషా, స్రవంతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పల్నాటి నరేశ్

జాగృతి అధ్యక్షురాలు కవితను విమర్శించే స్థాయి బీఆర్ఎస్‌కు లేదు

మహేశ్వరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను విమర్శించే స్థాయి మహేశ్వరం బీఆర్ఎస్ నాయకులకు లేదని జాగృతి నాయకుడు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేశ్ అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా రెండు రోజులు మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించిన కవిత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై, కొందరు భూకబ్జాదారులపై మాట్లాడారన్నారు. ఇది సహించని కొందరు బీఆర్ఎస్ నాయకులు కవితపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం తగదన్నారు. నరేశ్ శనివారం మహేశ్వరంలో విలేకరులతో మాట్లాడారు. కవిత చేసిన విమర్శలకు బీఆర్ఎస్ నాయకులు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. భూముల కబ్జాలు చేసిన బీఆర్ఎస్ నాయకులకు కవితను విమర్శంచే హక్కు లేదన్నారు. ఇకపై కవితను ఎవరు విమర్శించినా సహించేది లేదన్నారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు వెంకటేష్, శ్రీకాంత్, సాయికిరణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్.. అన్నీ బహుజన వ్యతిరేక పార్టీలే



మాట్లాడుతున్న విశారదన్ మహరాజ్

షాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అన్నీ బహుజనులకు యాంటీ పార్టీలేనని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు రిజర్వేషన్ల కోసం సంఘటితమై పోరాడాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహరాజ్, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. శనివారం షాబాద్‌లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 42వ రోజుకు చేరింది. శనివారం వారు మద్దతు తెలిపారు. చదువు, ఉద్యోగాల కోసం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు పోరాటాలు చేస్తుండటం బాధాకరం అన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్యంతో బహుజనులు అనగారిపోయారన్నారు. నాడు పండుగ సాయన్న, మాదిగ బిడ్డ తుప్పలయ్య రెడ్డి ఆధిపత్యంపై పోరాటం చేశారని గుర్తుచేశారు. బహుజనుల తలరాత రాసే పదవుల్లో ఉన్నది మొత్తం రెడ్డిలే అన్నారు. అనగారిన వర్గాలకు కీలక పదవులు దక్కడం లేదన్నారు. నాయకత్వానికి బీసీలు ముందుకు రావాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు రాజకీయ ఉన్నత పదవుల్లో కూర్చోవాలన్నారు. కార్యక్రమంలో రిజర్వేషన్ సాధన సమితి సభ్యులు అంజనేయులు, రవీందర్, రాజేందర్ గౌడ్, పాండు, శ్రీనివాస్‌గౌడ్, రాపోల్ నర్సింహులు, చేవెళ్ల స్వామి, రాము, కమ్మరి శ్రీను, రమేష్‌యాదవ్, ఒగ్గు రాజు, మల్లయ్య, చంద్రయ్య, మానయ్య, లింగం, వెంకటయ్య, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో పెరుగుతున్న క్యాన్సర్ బాధితులు

శామీర్‌పేట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): దేశంలో ప్రతీ వంద మందిలో పది మంది క్యాన్సర్ బారిన పడి యాతన అనుభవిస్తున్నారని స్త్రీల(గైనకాలజీ) స్పెషలిస్టు డాక్టర్లు పోశాల ప్రజ్ఞకీర్తి, కీర్తన తెలిపారు. శనివారం అలియాబాద్ చైరస్తాలోని దక్ష జూనియర్ కళాశాలలో ఇంటర్, హైస్కూల్ విద్యార్థులకు లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం మెడికల్ కాలేజీ, ఆస్పత్రుల ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ 7 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు క్యాన్సర్ బారినపడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. 9 నుంచి 14ఏళ్ల లోపు పిల్లలు రెండు డోసుల వ్యాక్సిన్ వేసుకుంటే క్యాన్సర్‌ను అరికట్టొచ్చని తెలిపారు. అలాగే 15ఏళ్ల పైబడిన వారు కూడా వ్యాక్సీన్‌ను తీసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల చైర్మన్ శివశంకర్, డైరెక్టర్ మల్లేశ్, ఆర్వీఎం ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ ఎం.లక్ష్మణ్, సహాయ మేనేజర్ హేమశ్రీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిది



గుట్ట రాజును కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


షాద్‌నగర్ అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి, సర్వతోముఖాభివృద్ధికి పాటుపడిన కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు కన్న తల్లిలాంటిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుట్ట రాజు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే శంకర్ రాజుకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. తనకు ముఖ్య అనుచరుల్లో ఒకడుగా ఉండి, చిన్న చిన్న కారణాలతో బీఆర్ఎస్‌లోకి వెళ్లిన రాజు తిరిగి కాంగ్రెస్‌లోకి సంతోషంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ స్వార్థ రాజకీయాలకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తట్టుకోలేరని, సొంత బిడ్డనే పార్టీ నుంచి గెంటేసిన పార్టీ అని అన్నారు. ఆ పార్టీలో ఉండి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, అందర్ని ఆదరించి, అభిమానించే కాంగ్రెస్‌లోకి రావాలని శంకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షాద్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి.బాల్‌రాజ్‌గౌడ్, మండలాధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, కొందుర్గు విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎక్బష్యారెడ్డి, మొగిలిగిద్ద గ్రామ నాయకులు కోట్ల శ్రీశైలం, దయాసాగర్, నారాయణరెడ్డి, పఠాన్‌పాషా, జి.శ్యాంసుందర్, ఆర్. మల్లేష్, సురేందర్, భరత్, శివకుమార్ పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా ఒకే ఒక్క ఓటు ఉండాలి

దేశంలో ఎక్కడైనా ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ఎన్నికల సంఘం శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ డిమాండ్ చేశారు. క్యాంపు ఆఫీసులో ఓట్ చోర్-గద్ది చోడ్ అనే కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఓట్ చోర్‌పై సంతకాల సేకరణ ప్రారంభించారు.

విషాదం మిగిల్చిన విహార యాత్ర

- వండర్‌లాలో ఈత కొడుతూ విద్యార్థికి అస్వస్థత
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి



శివకుమార్(ఫైల్)

ఆదిభట్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రావిర్యాలలోని వండర్‌లాకు విహార యాత్రకు వచ్చిన విద్యార్థులకు విషాదం మిగిలింది. ఈ ఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. హైదరాబాద్‌లోని అమీర్‌పేటలోని సిస్టర్ నివేదిత స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులు శుక్రవారం విహార యాత్రకు వండర్‌లాకు వెళ్లారు. మధ్యాహ్నం 2 గంటలకు భోజనం చేశాక స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతున్న విద్యార్థుల్లో వేశంగి శివకుమార్(13) తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో పాఠశాల యాజమాన్యం ఎల్బీ నగర్‌లోని గ్లీన్ గిల్స్ అవేర్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శివకుమార్ మృతిచెందాడు. బాలుడి తండ్రి సునీల్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆదిభట్ల సీఐ రవి కుమార్ తెలిపారు.

శంషాబాద్ ప్రభుత్వాస్పత్రికి భూమి పూజ



ప్రభుత్వ ఆస్పత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

శంషాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి కేటాయించిన భూమిలో భవన నిర్మాణం కోసం ఆయన స్థానిక నాయకులతో కలసి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికులకు ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు రూ.5కోట్ల హుడా నిధులు వెచ్చించి ప్రభుత్వ ఆసుపత్రికి అన్ని సౌకర్యాలతో సొంత భవనాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. శంషాబాద్‌లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందని ప్రకాశ్ గౌడ్ చెప్పారు. అలాగే ఐఆర్‌జీఎస్ పథకానికి చెందిన 1.95 లక్షలు వెచ్చించి ఎయిర్‌పోర్టు నిర్వాసిత కాలనీ నుంచి కొత్వాల్ గూడ వరకు రోడ్డు నిర్మిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ గణేశ్‌గుప్తా, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డిసెంబరు 10, 11 తేదీల్లో... జాతీయ మల్టీ డిసిప్లినరీ సదస్సు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

చేవెళ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వచ్చే డిసెంబరు 10, 11 తేదీల్లో చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశోధన వాతావరణం, అభివృద్ధి, అకడమిక్ నెట్వర్క్ బలోపేతం, ఎస్డీజీ-16 లక్ష్య సాధనలో భాగంగా రెండు రోజుల జాతీయ మల్టీ డిసిప్లినరీ సదస్సు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ కాంచన లత తెలిపారు. సదస్సు బ్రోచర్లను శనివారం విడుదల చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ జాతీయ సదస్సును తెలంగాణ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్, జాతీయ సంస్థలు స్పాన్సర్ చేస్తున్నాయన్నారు. 'శాంతియువత సమాజం, న్యాయబద్ధ పాలన, సమ గ్రాభివృద్ధి-సవాళ్లు..' అనే అంశాలపై నిపుణులు చర్చిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.రమేశ్‌కుమార్, సదస్సు కన్వీనర్ ఎంఏ.మాలిక, సహ కన్వీనర్ ఎ.కవిత తదితరులు పాల్గొన్నారు.

పంట నేలరాలి.. గడ్డి నీట నాని...

- గుదిబండగా మారిన వరి కోతలు
- హార్వెస్టర్లతో నూర్పిడి చేయిస్తే పొలంలోనే రాలుతున్న వడ్లు
- తుఫాన్ ప్రభావంతో నేలవాలి తడిసిన గడ్డి
- పశుగ్రాసం కొనక తప్పని పరిస్థితి



యాచారంలో వరి కోస్తున్న హార్వెస్టర్

యాచారం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వరి కోతలు రైతులకు గుదిబండంగా మారాయి. ఇటీవలి మొంథా తుఫాన్ కారణంగా మండలంలోని వివిధ గ్రామాల్లో వరి పంట నేలకొరిగింది. దీంతో కూలీలతో కోయించినా, హార్వెస్టర్లతో కోయించినా వడ్లు నేల రాలుతున్నాయి. వడ్లు, గడ్డి పాడయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

రేట్లు పెంచిన హార్వెస్టర్ల నిర్వాహకులు

స్థానికంగా హార్వెస్టర్లు లేక ఇతర ప్రాంతాల నుంచి రప్పించి వరి కోతలు సాగిస్తున్నారు. అన్ని గ్రామాల్లో ఒకేసారి పంట కోతకు రావడంతో హార్వెస్టర్లకు డిమాండ్ పెరిగింది. దీంతో గంటకు రూ.3వేలు,పొలంలో నీరుంటే గంటకు రూ.3,500 తీసుకుంటున్నారు. రెండు ఎకరాల్లో కోతకు రెండు గంటలకు రూ.7వేలు చెల్లిస్తున్నారు. కూలీలకైతే ఒక్క మనిషికి రోజుకు రూ.400 కూలి ఇస్తున్నారు. మనుషులతో రెండెకరాల కోతకు రూ.పది వేల ఖర్చు అవుతోందని రైతులు చెబుతున్నారు.

చేతికందని ఎండు గడ్డి

హార్వెస్టర్లతో వరి కోయిస్తే పశుగ్రాసం చేతికందదు. పంట మధ్య వరకే మిషన్ కట్ చేస్తుండటంతో పొలంలోనే గడ్డి మొత్తం పోతుంది. మిషన్ కోసిన చోట్ల సాళ్లలో పడిన గడ్డిని సైతం మోపు కట్టేందుకు వీలులేక పొలంలోనే వదిలేయాల్సి వస్తోంది. పంట నేలవాలి నానడంతో

వరి రైతుల తిప్పలు

కూలీలతో కోయించినా గడ్డి అంతా పొల్లుగా మారుతోంది. ఎలా కోయించినా పశుగ్రాసం అందడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల కోసం వేలు వెచ్చించి వేరే చోట గడ్డి కొనక తప్పడం లేదని రైతులు చెబుతున్నారు. వరి గడ్డి కొరతతో ఈ సారి రేటు పెరుగుతుందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హాలియా ప్రాంతాల నుంచి వరి గడ్డి దిగుమతి చేసుకుంటున్నామని చెబుతున్నారు.

రెండెకరాల కోతకు రూ.7వేల ఖర్చయింది



నా రెండెకరాల చేను కోతకు హార్వెస్టర్‌కు రూ.7వేలు తీసుకున్నారు. యంత్రం పెట్టి కొయిస్తే గడ్డి చేతికందలేదు. వర్షానికి నేలవాలి బాగా నానడంతో గడ్డి చేతికందకుండా యంత్రంలోనే నుజ్జునుజ్జయింది. పాడి పశువులకు, ఎడ్లకు వరి గ్రాసం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. వర్షాలతో పంటకు తీవ్ర నష్టం జరిగింది.

– గణేశ్, రైతు, మేడిపల్లి

1, 2, 3.. డ్యాన్స్



బెస్ట్ చాంపియన్‌షిప్ వరల్డ్ రికార్డు అవార్డును అందుకుంటున్న వెంకటేశ్(ఫైల్)

తాండూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా దేవనికొండకు చెందిన నర్సన్న, శ్యామలమ్మలు బతుకు దెరువు నిమిత్తం కొన్నేళ్ల క్రితం తాండూరుకు వలస వచ్చారు. వారి కుమారుడు బోయ వెంకటేశ్‌కు చిన్ననాటి నుంచి పోలీసు కావాలన్న కోరిక ఉండేది. ఓ సారి ఎన్‌సీసీ క్యాంప్‌కు వెళ్లిన సమయంలో తోటి విద్యార్థుల అద్భుతమైన డ్యాన్స్‌ను చూసి తానూ డ్యాన్సర్‌గా మారాలనుకున్నాడు. అప్పటి నుంచి సినిమా పాటలు వింటూ సొంతంగా వినాయక ఉత్సవాల్లో, వివాహాల్లో, పాఠశాలల్లో, కార్యక్రమాల్లో డాన్స్ చేస్తూ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. అలా అంచెలంచెలుగా ఎదిగి డాన్స్ మాస్టర్‌గా పలు పురస్కారాలను అందుకున్నాడు. వెంకటేశ్ ప్రాథమిక విద్యను కర్నూలులో అభ్యసించి, ఇంటర్, డిగ్రీని తాండూరులో పూర్తి చేశాడు.

పలు అవార్డులు.. సత్కారాలు

తాండూరులో స్వస్తిక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్స్ ప్రోగ్రాంలో నాట్య కళా పురస్కారం, ఇంద్రధనస్సు కళాకారుల బోనాల సంబురాలకు తీసుకెళ్లగా తెలంగాణ ఫోక్ డాన్స్ మాస్టర్‌గా పురస్కారం, ఉజ్వల సామాజిక స్వచ్ఛంద సేవా వారు నిర్వహించిన బంగారు తెలంగాణ-బోనాల సంబరాల్లో అభినందన సత్కారం, వారధి, దాశరథి, మ్యాజిక్ అండ్ ఫెస్టివల్ కార్యక్రమంలో నాట్య శిరోమణి అవార్డు, నాట్య తరంగిణి అవార్డు, స్వర మాధురి కార్యక్రమంలో స్వతంత్ర్య భారతికి-నృత్యహారతి కార్యక్రమంలో జాతీయ సమాఖ్య పురస్కారాలను అందుకున్నాడు. ఇటీవల హైదరాబాద్‌లో బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ల్యాంగ్వేజ్ కల్చరల్ తెలంగాణ ప్రతినిధి మామిడి హరికృష్ణ నుంచి బెస్ట్ చాంపియన్ వరల్డ్ రికార్డు అవార్డును 2019లో త్యాగరాయ గానసభలో అందుకున్నారు.

మాస్టర్‌గా రాణిస్తున్న యువకుడు

సినిమాల్లో సైడ్ డ్యాన్సర్‌గా..

నక్షత్రం సినిమాలో 'లాహిరి లాహిరి లబ్బరు బొమ్మ..' పాటకు గణేశ్ మాస్టర్ కొరియోగ్రఫీలో సైడ్ డ్యాన్సర్‌గా వెంకటేశ్ రాణించాడు. శేఖర్ మాస్టర్ సహకారంతో జర్నీ సాంగ్‌లో, రక్తచరిత్ర, ది రియల్ స్టోరీ సినిమాల్లో సైడ్ డ్యాన్సర్‌గా పని చేశాడు. ఉస్మానియా యూనివర్సిటీలో డ్యాన్స్ పోటీలకు వెళ్లగా స్నేహితుల ద్వారా ఢీ-9 జోడీలో సైడ్ డ్యాన్సర్‌గా డాన్స్ చేసి ప్రతిభను నిరూపించుకున్నాడు. మాస్టర్ సాయితేజ శిక్షణలో తన కళకు మెరుగులు దిద్దుకున్నాడు.

డిగ్రీ చదువుతున్న రోజుల్లో...

ఒక పూట తినడానికి కూడా తిండి కూడా దొరకని టైంలో తాండూరుకు వలస వచ్చాం. డిగ్రీ చదువుతున్న సమయంలో సిద్ధార్థ డిగ్రీ కాలేజీలో ఫేర్వెల్ పార్టీకి చేసిన గ్రూప్ డాన్స్ నా జీవితాన్ని మలుపు తిప్పింది. కాలేజీ నుంచి ఓ యూలో డాన్స్ పోటీలకు వెళ్లగా అక్కడ ఒక స్నేహితుడి ద్వారా సైడ్ డ్యాన్సర్‌గా అవకాశం లభించింది. ఢీ-9లో జోడీలో సైడ్ డ్యాన్సర్‌గా తొలి అడుగు పడింది. తాండూరు చౌరస్తాలో 100 మంది విద్యార్థులతో డాన్స్ చేయించాను. నా వద్ద డ్యాన్స్ ప్రాక్టీస్ చేసిన వాళ్లు డ్యాన్స్ మాస్టర్లుగా ఎదిగారు.

– వెంకటేశ్, డ్యాన్స్ మాస్టర్, తాండూరు

బీసీ కులాలన్నీ ఏకం కావాలి



ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న బీసీ సంఘాల నాయకులు

వికారాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): బీసీ కులాలన్నీ ఏకం కావాల్సిన సమయమొచ్చిందని, 42శాతం రిజర్వేషన్ సాధించేందుకు పోరాటాలు చేయాలని బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ అన్నారు. శనివారం వికారాబాద్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో బీసీ కుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ, జిల్లా బీసీ కుల సంఘాల జేఏసీని ఎన్నుకున్నారు. కార్యాచరణ కమిటీ చైర్మన్‌గా గుడిసె లక్ష్మణ్, కన్వీనర్ యాదగిరియాదవ్‌లను ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్షుడిగా బీఆర్ శేఖర్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్, ఉపాధ్యక్షులు విఠల్, రిటైర్డ్ టీచర్ ఉమాశేఖర్, కార్యదర్శులు విజయప్ప, నారాయణ, ఎగ్జిక్యుటివ్ సెక్రటరీలుగా కోడి లక్ష్మణ్, వెంకటేశ్, సలహాదారులు రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఎల్లయ్య, బీసీ సంఘాల నాయకులను ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లకు పనిచేయాలని, ఉద్యోగ, విద్య అవకాశాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నాగేందర్‌గౌడ్, మాజీ ఎంపీపీ నర్సిములు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్, అంజనేయులు, వెంకటదాసు, అంజయ్య, శేఖర్, రమేష్‌గౌడ్, శంకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

జిల్లా క్రికెట్ టోర్నీ విజేత తాండూరు జట్టు



ట్రోఫీ అందుకుంటున్న తాండూరు క్రికెట్ టీం

తాండూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో తాండూరు జట్టు విజేతగా నిలిచింది. శనివారం పరిగి మినీ స్టేడియంలో తాండూరు-వికారాబాద్‌ల మధ్య ఫైనల్‌మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న వికారాబాద్ 10 ఓవర్ల మ్యాచ్‌లో 9 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. అనంతరం తాండూరు జట్టు మరో 3ఓవర్లు మిగిలి ఉండగానే 2వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో తాండూరు జట్టు కెప్టెన్, కీపర్ కనవ్‌పండిట్ ఆల్ రౌండర్ రిష్విత్ చంద్ర బౌలర్లు అభిలాశ్, అర్ణవ్‌లు ఉత్తమ ప్రతిభను కనబరిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ టోర్నీలో కనవ్ పండిట్ 94 పరుగులు, రిష్విత్ చంద్ర 77పరుగులతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. టోర్నీలో అభిలాష్ 10 వికెట్లు తీశాడు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అనంతయ్య, కృష్ణమూర్తి, పీఈటీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

చేవెళ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలకు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని బీజేపీ చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎ.అనంతరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 2016లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించినప్పటికీ పక్కా భవనాలు నిర్మించక అద్దె భవనాల్లోనే చదువు బోధిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం సొంత భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చీర శ్రీనివాస్, మహేందర్, పత్తి సత్యనారాయణ, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, అభిశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ



వెనక నుంచి బస్సును ఢీకొన్న లారీ

పూడూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సును ఓ లారీ వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ముప్పు తప్పింది. ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. శనివారం పరిగి డిపో బస్సు 34మందితో బీజాపూర్ జాతీయ రహదారిపై పరిగి నుంచి మెహిదీపట్నం వెళ్తోంది. ఈ క్రమంలో చిన్నబండతండా గేటు వద్ద వెనక నుంచి వచ్చిన లారీ.. బస్సును ఢీకొట్టింది. అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బస్సును రోడ్డుపక్కన నిలిపాడు. ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. బస్సు వెనక భాగం డ్యామేజ్ అయింది. అనంతరం స్థానికులు లారీని పోలీసు స్టేషన్‌కు తరలించారు. చేవెళ్ల-మిర్జాగూడ రూట్లో ఇదే హైవేపై ఆర్టీసీ బస్సు-కంకర టిప్పర్ ఢీకొన్న ప్రమాదం మరువక ముందే ఇలాంటి సంఘటన మరోటి చోటుచేసుకోవడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు.

పంచాయతీ బకాయిలపై ప్రభుత్వం ఆరా



కులకచర్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల 22 నెలల బకాయిలపై ప్రభుత్వం ఆరా తీస్తున్నట్లు సమాచారం. సర్పంచ్‌ల పదవీ కాలం 2023 డిసెంబరులో పూర్తయింది. అప్పటి నుంచి గ్రామాలు ప్రత్యేకాధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. పంచాయతీల నిర్వహణ బాధ్యత కార్యదర్శులపై పడింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. ఇందుకు తోడు రాష్ట్ర ప్రభుత్వం సైతం పెద్దగా నిధులు సమకూర్చలేదు. దీంతో కార్యదర్శులు అప్పు చేసి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, ఇతర పనులు చేపట్టారు. గ్రామ జనాభాను బట్టి ఒక్కో కార్యదర్శి రూ.3లక్షల నుంచి 5లక్షల వరకు అప్పు చేసి పనులు చేశారు. ఖర్చుకు సంబంధించి మంజూరు కాని బిల్లుల వివరాలు, పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ, ఇతర పనుల కోసం పంచాయతీ కార్యదర్శులు అప్పుల వివరాలను సేకరిస్తున్నారు. వివరాలతో నివేదికను రూపొందించి ప్రభుత్వానికి నివేదించనున్నారు. కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లో 57గ్రామ పంచాయతీలున్నాయి. కార్యదర్శులు రూ.లక్షల్లో అప్పు చేసి గ్రామాల్లో పనులకు వెచ్చించారు. 22నెలలకు సంబంధించి ప్రతీ పంచాయతీకి రూ.లక్షల్లో రావాల్సి ఉంది. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు పంపిన వివరాల ఆధారంగా ప్రాధాన్యత క్రమంలో నిధులు విడుదల చేసే అవకాశం ఉంది.

కోళ్ల పందెం.. గుట్టు రట్టు

- రూ.60,950, 4 కార్లు, 13 సెల్‌ఫోన్ల స్వాధీనం



ఫాంహౌస్ కోళ్ల పందెంలో పట్టుబడిన నిందితులు

మొయినాబాద్ రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కోళ్ల పందేలా స్థావరంపై ఎస్వోటీ టీం దాడి చేసి పందెం కోళ్లను, ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్న ఘటన మొయినాబాద్ మండలం బాకారం జాగీర్ గ్రామ సమీపంలోని ఫాంహౌస్‌లో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం బాకారం సమీప ఫాంహౌస్‌లో ఏపీలోని రాజమండ్రి ప్రాంతానికి చెందిన కోళ్ల పందెం నిర్వాహకుడు దాట్ల కృష్ణంరాజు శనివారం రాత్రి కోళ్ల పందెం నిర్వహించాడు. పక్కా సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. రూ.60,950, నాలుగు కార్లు, 13ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 22కోళ్లను(15 ప్రాణాలతో, 7చనిపోయినవి) స్వాధీనం చేసుకున్నారు. దాట్ల కృష్ణంరాజుతో పాటు మొత్తం 14 మందిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గతంలో తోలుకట్టలో గల ఓ ఫాంహౌస్‌లో నిర్వహించిన కోళ్ల పందెంలో కృష్ణంరాజు రూ.33 లక్షలు పెట్టినట్టు పోలీసు విచారణలో తేలింది. శనివారం బాకారం జాగీర్ సమీపంలోని కోళ్ల పందెంలోనూ రాజే నిర్వాహకుడిగా తేల్చినట్టు తెలిసింది. పట్టుబడిన వారిలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అభాగ్యుడికి చేయూత

- స్పందించిన మున్సిపల్ కమిషనర్
- ఆసుపత్రికి వృద్ధుడి తరలింపు
- చికిత్స అనంతరం వృద్ధాశ్రమానికి పంపే ఏర్పాట్లు


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి

ఆమనగల్లు, నవంబరు 22 (ఆంధ్ర జ్యోతి): ఆమనగల్లు పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక నివాస గృహాల మధ్య ఓ వ్యక్తి నిస్సహాయ స్థితిలో ఉన్న విషయాన్ని 'చలికి వణుకుతూ.. ఆరోగ్యం క్షీణిస్తూ..' శీర్షికన శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్ స్పందించారు. సిబ్బందితో కలిసి కాలనీకి చేరుకున్నాడు. మతిస్థిమితం సరిగా లేక 20 రోజులుగా ఓ గేటు వద్ద చలికి వణుకుతూ కాలం వెల్లదీస్తున్న అభాగ్యుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే, తన పేరు విజయ్, తనది నాగోలు అని ఒకసారి, ఈ ఊరే(ఆమనగల్లు) అని మరోసారి అతడు చెప్పాడు. సరైన ఆధారాలు దొరకలేదు. నాగోలు ప్రాంతానికి సమాచారం అందించినా వివరాలు లభ్యం కాలేదు. అప్పటికే కొందరు స్థానికులు అచేతనంగా పడి ఉన్న అభాగ్యుడికి సపర్యలు చేసి ఆహారం, దుస్తులు అందించారు. అంబులెన్స్ మున్సిపల్ సిబ్బంది ఆ వ్యక్తిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్ నాగరాజు, సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా, వృద్ధుడి వద్ద రూ.12 వేలు నగదు ఉన్నట్లు సమాచారం. అభాగ్యుడిని ఐసీడీఎస్ సహకారంతో ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ తెలిపారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సీఐటీయూ నాయకులు
- కార్మికులతో కలిసి నిరసన


కందుకూరు : హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై రాస్తారోకోలో నాయకులు, కార్మికులు

ఇబ్రహీంపట్నం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించేవిగా ఉన్నాయని, ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం ఇబ్రహీంపట్నంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, కమిటీ సభ్యులు జగన్, రాము, రాజు, జయమ్మ ఉన్నారు.

కొత్తూర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బీసా సాయిబాబు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తిమ్మాపూర్ సమీపంలో గల ఐవోసీఎల్ పరిశ్రమ ఎదుట సాయిబాబు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం కార్మికుల పట్ల శాపంగా మారిందన్నారు. వారిని చిన్న చూపు చూస్తూ, సంక్షేమాన్ని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. 45 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించడం వెనుక ఉన్న మర్మం కార్పొరేట్ శక్తులను ధనవంతులుగా చేయడమేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రహ్లాద్, శేఖర్, సోమ్లానాయక్, నందిగామ మండల కన్వీనర్ కొంగరి నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.


కొత్తూర్ : ఐవోసీఎల్ పరిశ్రమ ఎదుట నిరసన తెలుపుతున్న సాయిబాబు, కార్మికులు

షాబాద్ : నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ చందన్‌వెల్లి ఇండస్ట్రీస్ క్లస్టర్ కన్వీనర్ దేవేందర్ అన్నారు. చందన్‌వెల్లి పారిశ్రామికవాడలో మాట్లాడుతూ కేంద్రం కార్మిక సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. నర్సింహులు, అంజయ్య, షబ్బీర్, నర్సింహులు ఉన్నారు.

కందుకూరు : నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతుందని, వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల నాయకులు శేఖర్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులతో కలిసి శనివారం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై రస్తారోకో నిర్వహించారు. కార్మిక సంఘాల నాయకులు కుమార్, రవికుమార్, ఎం.నరసింహ, ఎస్.రాములు, తదితరులు పాల్గొన్నారు.

యాచారం : కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని సీఐటీయూ మండల కార్యదర్శి చందూనాయక్ అన్నారు. మాల్‌లో కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. సీఐటీయూ నాయకులు సత్యనారాయణ, సుజాత, జంగయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

క్రైం కార్నర్


సుమతమ్మ(ఫైల్)

చేవెళ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవరంపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై వనం శిరీష, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. దేవరంపల్లికి చెందిన అలుగారి సుమతమ్మ(66) గ్రామంలోనే ఇంటి వద్ద ఒంటరిగా ఉంటుంది. ఆమె కుమారుడు రాఘవేందర్‌రెడ్డి షాబాద్ మండలంలోని నాగర్‌గూడ చౌరస్తా వద్ద అద్దె ఇంట్లో ఉంటున్నాడు. నిత్యం గ్రామానికి వచ్చి వ్యవసాయ పనులు చేసుకొని తిరిగి వెళ్తుంటాడు. ఈక్రమంలో శనివారం ఉదయం 11:30 గంటల సమయంలో ఇంటికి వచ్చిన ఆయన.. తల్లి అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు ధ్రువీకరించారు. అయితే, ఆమె మెడలో ఉన్న గొలుసు, చెవికమ్మలు కన్పించకపోవడంతో మరణంపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సై చేరుకుని సేకరించారు. రాఘవేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కారును లారీ ఢీకొనడంతో వ్యక్తి..

శంషాబాద్ రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కారును లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన ఘటన శంషాబాద్ మండలంలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి కథనం మేరకు.. మెదక్ మండలంలోని బ్రహ్మిని వీధికి చెందిన కామిని భరత్(26) శనివారం మెదక్ నుంచి కారులో అదే కాలనీకి చెందిన వేముల శేఖర్ కుటుంబ సభ్యులతో కొల్లాపూర్‌లోని సింగోటం నరసింహస్వామి ఆలయానికి బయలుదేరాడు. మార్గమధ్యలో ఓఆర్ఆర్ రోడ్డు పెద్దగోల్కోండ వైపు నుంచి తుక్కుగూడకు వెళ్తున్న లారీ కారును ఢీకొట్టింది. దాంతో కారు టైర్ పగిలింది. తీవ్రగాయాలు కావడంతో భరత్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి సోదరుడు సాయిచరణ్ ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రోడ్డు ప్రమాదం

- వ్యక్తికి తీవ్ర గాయాలు

శంషాబాద్ రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ ఎయిర్‌పోర్టులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం ఆర్జీఐఏ ఔట్‌పోస్టు పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎయిర్‌పోర్టులోని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ బిల్డింగ్ వద్ద పహాడీషరీఫ్ నుంచి ఎయిర్‌పోర్టులోకి వస్తున్న ఎలక్ట్రికల్ స్కూటీని వెనకాల నుంచి ఇన్నోవా కారు బలంగా ఢీకొనడంతో ఎలక్ట్రికల్ వెహికిల్ మీద ఉన్న వ్యక్తి కాలు విరిగింది. గమనించిన వాహనాదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని శంషాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యాచారం మండలానికి 13,200 ఇందిరమ్మ చీరలు


యాచారం ఐకేపీ కార్యాలయంలో చీరలు

యాచారం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని 24 గ్రామపంచాయతీలలో 1,307 మహిళా సంఘాలుండగా.. 13,200 ఇందిరమ్మ చీరలు శనివారం ఐకేపీ కార్యాలయానికి చేరాయి. 18ఏళ్లు నిండిన మహిళలకు, సంఘాలలో ఉన్నవారికి చీరలు పంపిణీ చేస్తామని ఐకేపీ ఏపీఎం రవీందర్ తెలిపారు. వృద్ధులు, సంఘంలో లేనివారికి కూడా చీరలు పంపిణీ చేస్తామన్నారు. సంఘంలోలేని వారిని చేర్చి చీరలు పంపిణీ చేయాలనే నిబంధన ఉందని ఆయన వెల్లడించారు. దివ్యాంగులైన మహిళలకూ పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తోందని ఆయన తెలిపారు.

చౌదరిగూడ : జిల్లేడ్ చౌదరిగూడ మండలానికి 6,451 చీరలు వచ్చినట్లు ఏపీఎం హరిలాల్ మీడియాకు తెలిపారు. చీరలను గ్రామాల వారీగా మహిళలకు అందినున్నట్లు తెలిపారు. ఆయనతో తహసీల్దార్ జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, మహిళ సంఘాల సభ్యులు ఉన్నారు.

మాడ్గుల : మండల కేంద్రంలోని రైతువేదికలో ఈనెల 24న ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

స్వాతంత్ర్యోద్యమానికి ఊతమిచ్చిన 'వందేమాతరం'


మహేశ్వరం : వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు, బీజేపీ నాయకులు

మహేశ్వరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వందేమాతర గీతం స్వాతంత్ర్య పోరాటానికి ఎంతో ప్రేరణనిచ్చిందని, ఉద్యమానికి ఊతమిచ్చిందని బీజేపీ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ శ్రీరాములు యాదవ్ అన్నారు. శనివారం మన్‌సాన్‌పల్లి చౌరస్తాలో వివిధ పాఠశాల విద్యార్థులతో బీజేపీ మండలాధ్యక్షుడు యాదీష్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. దేవేందర్‌రెడ్డి, కుండె వెంకటేశ్, శ్రీనివాస్, దేవేందర్, శ్రవణ్, ఉపేందర్, మల్లేష్ తదితరులున్నారు.

షాబాద్ : వందేమాతర గేయం స్వాతంత్ర్య పోరాటానికి శక్తిగా నిలిచిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మద్దూరి మాణయ్య అన్నారు. నాగర్‌గూడ శ్రీ చైతన్య స్కూల్‌లో సామూహిక గేయాన్ని ఆలపించారు. కరస్పాండెంట్ ప్రసాద్, నాయకులు మహేందర్, అనంతం, సురేష్‌గౌడ్, రవి, రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.

యాచారం : వందేమాతరం గేయం దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ముడిపడి ఉందని బీజేపీ మండలాధ్యక్షుడు జె.విజయ్‌కుమార్ అన్నారు. యాచారం ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి వందేమాతర గేయాలాపన చేశారు. బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు రవీందర్, నాయకులు కె.పురుషోత్తమ్, ఆర్.విజయ్‌కుమార్, ఈశ్వర్, జగదీశ్‌యాదవ్, నరేష్, బి.నాగరాజులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఆమనగల్లు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్ తెలిపారు. 15వ వార్డుకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన కార్యాలయం వద్ద శనివారం స్థానిక నాయకులతో కలిసి ప్రొసీడింగ్స్ అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అప్పం శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర నాయకుడు కుమార్‌గౌడ్, తాళ్ల రవి, 15వ వార్డు ఇన్‌చార్జి సుభాష్ ఉన్నారు.

తలకొండపల్లి : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల దశాబ్దాల సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఎండీ ఆరిఫ్, కాంగ్రెస్ నాయకుడు అశోక్ అన్నారు. వెల్జాలలో స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. కృష్ణయ్య, లింగం యాదవ్, అబ్బాస్, విష్ణు, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదవాలి


యాచారం : బహుమతి అందిస్తున్న సీఐ నంధీశ్వర్‌రెడ్డి

యాచారం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సీఐ నందీశ్వర్‌రెడ్డి హితవు పలికారు. శనివారం కుర్మిద్ద ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు, డీఈవో ఇతర పదవీ బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులకు సీఐ బహుమతులందించారు. కార్యక్రమంలో హెచ్ఎం పాండురంగారెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

ఆమనగల్లు : విద్యార్థినులు లక్ష్యాలను నిర్దేశించుకొని సాధనకు పట్టుదల, ఆత్మస్థైర్యంతో చదవాలని సంఘసేవకుడు పాపిశెట్టి రాము పిలుపునిచ్చారు. ఆమనగల్లు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ ఎంపికకు నిర్వహించే పరీక్షకు సిద్ధమవుతున్న 8వ తరగతి విద్యార్థులకు యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను సమకూర్చారు. టీచర్లు, సంస్థ సభ్యులతో కలిసి విద్యార్థినిలకు రాము వాటిని పంపిణీ చేశారు. హెచ్ఎం రామలక్ష్మి, టీచర్లు, సేవా సంస్థల సభ్యులు పాత్లావత్ శ్రీను నాయక్, తదితరులు ఉన్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన


కొందుర్గు : విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే శంకర్

కొందుర్గు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అయోధ్యపూర్ తండాలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం పూజలు నిర్వహించిన అర్చకులు స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో యజ్ఞాలు, హోమాలు జరిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. నిత్యం దైవారాధన చేస్తేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. కొందుర్గు మండలం కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, కేకే కృష్ణ, చంద్రశేఖర్, యాదయ్య, మల్లేశ్, శ్రీధర్‌రెడ్డి, గోపాల్ నాయక్, విజయ్‌తో గ్రమ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అన్నప్రసాదం.. ముక్తి మార్గం

షాద్‌నగర్ అర్బన్ : నిత్య పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం వితరణ చేసే భక్తులకు ముక్తి మార్గం లభిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధి చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్పల అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకు ముందు అంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, అన్నదాత వీర్లపల్లి శివ, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్ష పవిత్రమైనది

మొయినాబాద్ రూరల్ : అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనదని బీఆర్ఎస్ మొయినాబాద్ మండల లీగల్‌సెల్ అధ్యక్షుడు సురేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని శివాలయంలో అయ్యప్ప స్వాములకు ఆయన అన్నప్రసాద వితరణ చేశారు. శివాలయం సన్నిధానం స్వాములతో పాటు వివిధ గ్రామాలకు చెందిన స్వాములు పాల్గొన్నారు.

ఏమవుతుందో?

(ఐదో పేజీ తరువాయి)

ఇంకా కొనసాగుతోంది. శనివారం అర్ధరాత్రి వరకు అధికారులు రిజర్వేషన్లపై కసరత్తు చేస్తూనే ఉన్నారు. కొన్ని మండలాల్లో ఈ ప్రక్రియ పూర్తయినప్పటికీ నగర శివారు మండలాల్లో ఇంకా ఖరారు చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. వాస్తవానికి ఇంతకు ముందు జిల్లా పరిషత్, పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ఈ మేరకు అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఈ మేరకు ఇటీవల ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ కూడా విడుదలై నామినేషన్ల స్వీకరణ మొదలైంది. అయితే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపట్టిన హైకోర్టు చివరకు నోటిఫికేషన్ కూడా రద్దుచేసిన సంగతి తెలిసిందే. దీంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. పాత రిజర్వేషన్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించింది. తొలుత పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సుప్రీం కోర్టు సూచనల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తున్నారు. దీంతో ఇటీవల సర్పంచ్, వార్డులకు ప్రకటించిన రిజర్వేషన్లన్నీ మళ్లీ మారుతున్నాయి.

నేడు ఖరారయ్యే అవకాశం!

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డులకు సంబంధించిన రిజర్వేషన్లు నేడు ఖరారయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ దాదాపు పూర్తయిందని, ఆదివారం సాయంత్రం వీటిని ఖరారు చేసి జీవో విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు మిగతా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. రిటర్నింగ్ అధికారులతో పాటు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల నియామకం జరిగింది. బ్యాలెట్ బాక్సులు కూడా సిద్ధంగా ఉన్నాయి. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు ప్రకటించినా నిర్వహించేందుకు వీలుగా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఈమేరకు అధికారులు తెలిపారు. కాగా, ఎన్నికల సంఘం జిల్లా స్థాయిలో అబ్జర్వర్లను కూడా నియమించి క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తోంది.

వీడని ఉత్కంఠ!

(ఐదో పేజీ తరువాయి)

తెలిసింది. స్థానికత అంశంతో పాటు ఐదేళ్ల పార్టీ సీనియార్టీని పరిగణనలోకి తీసుకోవాలని కొందరు సీనియర్లు ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. రంగారెడ్డి జిల్లా విషయంలో ఉత్కంఠ మరి కొంత కాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

రంగారెడ్డి అధ్యక్ష బరిలో వీరే...

రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్ష పీఠం కోసం అనేక మంది నేతలు పోటీ పడుతున్నారు. నగర శివార్ల నుంచి అంగబలం, అర్థబలం ఉన్న వారు ఎక్కువ మంది ఈ పదవి ఆశిస్తున్నారు. అందులో ప్రధానంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, దీపా భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, సతీశ్, రాజిరెడ్డి, పారిజాత, భీమ్‌భరత్, సిద్దేశ్వర్, ఐలా శ్రీనివాస్‌గౌడ్, బట్టు కిషన్‌రెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి రాచబల్లు వెంకటేశ్వర్లు తదితరులు పోటీపడుతున్నారు.

ఉపసర్పంచ్‌గా ధారాసింగ్ ప్రస్థానం

వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన ధారాసింగ్ ప్రస్తుతం టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఆయన ఉపసర్పంచ్‌గా తన రాజకీయ జీవితం ప్రారంభించారు. అనంతరం పెద్దేముల్ మండలంలో రెండుసార్లు ఎంపీపీగా, ఒకసారి జెడ్పీటీసీగా పనిచేశారు. అలాగే ఎఫ్ఏసీఎస్ చైర్మన్‌గా, డీసీఎంఎస్ డైరెక్టర్‌గా సేవలందించారు. ఆయన భార్య తారాబాయి పెద్దేముల్ సర్పంచ్‌గా పనిచేశారు. ధారాసింగ్ ప్రత్యక్ష ఎన్నికల్లో ఎప్పుడు కూడా ఓటమిని చవిచూడలేదు. మొదటి నుంచి క్రమశిక్షణ గల కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. గతంలో పార్టీలో డీసీసీ ఉపాధ్యాక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసినా..

మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌కు చెందిన వజ్రేశ్ యాదవ్. 19 అక్టోబరు 1965లో జన్మించారు. ఆయన పదో వతరగతి వరకు చదువుకున్నాడు. గతంలో బోడుప్పల్ పంచాయితీ ఉపసర్పంచ్‌గా, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేశారు. ఆయన భార్య తోటకూర లక్ష్మి 1997లో బోడుప్పల్ సర్పంచ్‌గా పని చేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్దకుమారుడు అజయ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మేయర్‌గా పని చేశాడు. మేడ్చల్ నుంచి 2009లో దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి, 2014లో టీడీపీ నుంచి, 2023 తిరిగి కాంగ్రెస్ నుంచి మొత్తం మూడు పర్యాయాలు ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీ విజయం వరించలేదు.. అయినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నాడు. టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా, నియోజకవర్గ ఇన్‌చార్జిగా పని చేస్తున్నారు. మంత్రులను ఒప్పించి నియోజకవర్గంలోని ఆయా మండలాలకు భారీగా నిధులను వెచ్చించి అబివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాడు. తిరిగి ఆయన డీసీసీ అధ్యక్షుడిగి ఎంపిక కావడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధరకు మొక్కజొన్నల కొనుగోళ్లు


మక్కలను పరిశీలిస్తున్న వెంకట్‌రెడ్డి

చేవెళ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మద్దతు ధరకే మొక్కజొన్న కొనుగోళ్లు చేయనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోళ్లను పరిశీలించారు. క్వింటాలుకు రూ.2,400 మద్దతు ధరతో ఎకరాకు 25 క్వింటాళ్ల వరకు మొక్కజొన్నలు కొనుగోలు చేస్తామన్నారు. ఆన్‌లైన్‌లో సాగు వివరాలు ఎంట్రీ చేయని రైతులు చాలా మంది ఉన్నారని.. కలెక్టర్ న్యాయం చేయాలన్నారు. కార్యదర్శి వెంకటయ్య, సిబ్బంది తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కందుకూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ఎండీ యూసుఫ్(36) గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి శనివారం పరామర్శించి రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. మ్యాక్ ప్రాజెక్టులో పనిచేస్తూ మృతిచెందడంతో ఆ కంపెనీ నుంచి రూ.2లక్షల ఆర్థికసాయం ఇప్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఎస్డీ అజీజ్ తదితరులు ఉన్నారు.


మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

'అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్'

ఇబ్రహీంపట్నం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో కాలం వెళ్లదీస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండల కార్యాలయలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ యువత, రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదని, కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగం కుంటుపడుతుందన్నారు.

ఎస్సీకి రిజర్వేషన్ కేటాయించాలి

కడ్తాల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): 79 సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీ పదవులు ఎస్సీలకు రిజర్వు కాలేదని, ఈసారి అవకాశం కల్పించాలని కోరుతూ రావిచెడ్‌లో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రమిచ్చారు. 1963నుంచి 2018వరకు సర్పంచ్, 1998నుంచి 2018వరకు ఎంపీటీసీ ఎస్సీలకు కేటాయించలేదని మండలాధ్యక్షుడు అబ్బు రమేశ్ అన్నారు.

ఘనంగా సత్యసాయి బాబా జయంతి

చేవెళ్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను శనివారం కౌకుంట్లలో సేవా సమితి సభ్యులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో స్వామివారి పల్లకీ సేవతోపాటు భజన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీసీఎమ్మెస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కృష్ణారెడ్డి కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సత్యసాయి భజన మండల కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ నాగేశ్వర్‌రెడ్డి, శివరామ్, తదితరులున్నారు.

నిరుపేదలకు సేవలందిస్తాం

మంచాల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు చేయూతనందిస్తామని జన సందేశ్ ఫౌండేషన్ చైర్మన్ గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. మంచాలలో ఇటీవల కంటి వైద్యశిబిరం నిర్వహించగా శనివారం దృష్టిలోపం ఉన్నవారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, జగదీశ్వర్‌రెడ్డి, నారెడ్డి నర్సింహారెడ్డి, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, గడ్డం రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కర్ణాటకలోని పుణ్యక్షేత్రాల సందర్శనకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

షాద్‌నగర్ అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల సందర్శనకు ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉష ప్రకటనలో పేర్కొన్నారు. షాద్‌నగర్ ఆర్టీసీ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు ఈనెల 24న ఉదయం 6.00 గంటలకు బయలుదేరి 28న ఉదయం తిరిగి వస్తుందన్నారు. 25న గోకర్ణకు చేరుకున్నాక సందర్శకులు సముద్ర స్నానంచేసి స్వామి దర్శనం చేసుకుంటారని, అనంతరం మురుడేశ్వర్, ఉడిపి కృష్ణ భగవానుడి దర్శనం. రాత్రి కొల్లూర్ చేరుకుంటారని, 26న ఉదయం ముక్కాంబిక దర్శనం, మధ్యాహ్నం శృంగేరి నుంచి రాత్రికి హర్నాడ్‌కు బస్సు వెళ్తుందని పేర్కొన్నారు. 27న హర్నాడు నుంచి ధర్మస్థల్‌కు, మధ్యాహ్నం కొక్కి సుబ్రహ్మణ్యం దర్శనం చేసుకుని తిరిగి బయలుదేరి 28న ఉదయం షాద్‌నగర్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ పుణక్షేత్ర యాత్రకు ఒక్కొక్కరికి రూ.5,200 బస్సు చార్జీ ఉంటుందని, బుకింగ్ కోసం 99592-26287, 91826-45281 నెంబర్లను సంప్రదించాలన్నారు.

సొంత నిధులతో రోడ్డు మరమ్మతు

చౌదరిగూడ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రెండేళ్లుగా రోడ్డు సరిగా లేక తండావాసులు ఇబ్బందులు పడ్డారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని సొంత నిధులతో రోడ్డుకు మట్టితో మరమ్మతులు చేశారు. శనివారం మండల పరిధిలోని సూర్యపల్యాతండా, దామరగిద్ద తండాలకు చెందిన తండావాసులు గాలిగూడ నుంచి తండాలకు వెళ్లే దారికి సొంత నిధులతో మట్టి వేయించారు. వెంకట్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, శంకర్‌నాయక్, పెంట్యానాయక్, పాండునాయక్, దేవుజ నాయక్, కిషన్‌నాయక్, పుల్యానాయక్, అతిరాం నాయక్ తదితరులున్నారు.

జక్కు నారాయణరెడ్డి మృతి పట్ల ప్రముఖుల సంతాపం


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

తలకొండపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): చుక్కాపూర్‌కు చెందిన జక్కు నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కర్మఘాట్ ఆంజనేయస్వామి దేవాలయ మాజీ చైర్మన్ రఘుమారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డిలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుమారులు జక్కు జగత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్ రెడ్డి, భార్య శ్యామలమ్మలను పరామర్శించారు. నర్సింహ, శ్రీనివాస్ యాదవ్, మండ్లీ రాములు, పద్మ నర్సింహ, మోహన్‌రెడ్డి, డోకూరు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు జర్నలిస్టులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కొందుర్గు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వెంకిర్యాలకు చెందిన మాజీ ఎంపీటీసీ మాసయ్య గౌడ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం పరామర్శించారు. మాసయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామన్నారు. నాయకులు కృష్ణారెడ్డి, దామోదర్‌రెడ్డి, లింగంగౌడ్, యాదయ్య ఉన్నారు.

వైన్‌షాపును తొలగించాలని ఆందోళన

శంషాబాద్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట వైన్‌షాపును తొలగించాలని సంఘసేవకుడు కె.సిద్దూరెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం బస్టాండ్ ఎదుట వైన్‌షాపు వద్ద ఏబీవీపీ నాయకుడు ప్రదీప్, భజరంగదల్ నాయకుడు రాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు. సిద్దూ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాపు ఎదురుగానే వైన్‌షాపు ఉండటంతో మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దానిని తొలగించాలని అన్నారు.